నారాయణ శతకము

శ్రీరస్తు.

నారాయణశతకము.

ఇది

మంగు వేంకటరంగనాథరావుగారివలన,

ముద్రించిప్రకటింపబడియె.



మొదటికూర్పు 1000 ప్రతులు

కాకినాడ.

శ్రీ వేంకటేశ్వరవిద్యాసాగర ముద్రాక్షరశాల.

1913

వెల 0—1—0

శ్రీ ర స్తు.

నారాయణ శతకము.

శ్లో॥ నమామి నారాయణ పాదపంకజం
వదామి నారాయణ నామనిర్మలమ్ ।
భజామి నారాయణ తత్త్వమవ్యయం
కరోమి నారాయణ పూజనంసదా॥

శ్లో॥ ఆలోక్యస్సర్వశాస్త్రాణి
విచార్యచ పునఃపునః ।
ఇదంమేకంసు నిష్పన్నం
ధ్యాయే న్నారాయణం సదా॥

శ్రీరమాహృదయేశ్వరా। భక్తజన చిత్తజల రుహాభాస్కరా।కారుణ్యరత్నాకరా ।నీవెగతికావవే నారాయణా। ౧॥ పాపకర్మములజేసి। నరకకూపములబడజాలనికను। నీపాదభక్తియొసగి।యొకదరిజూపవేనారా। ౨॥ దానధర్మములజేయ। నేరనీదాసులనుపొగడనేర। నానేరములుదలపక। దయచేసినన్నేలు నా। 3॥ ఆనయించుకలేకను। దుర్భాషలాడు నాజిహ్వయందు। నీనామచతుర

క్షరీ । దృఢముగానిలుపవలె నా.। ౪॥ ఒకటిపరిశు
ద్ధిలేక । నాజన్మమకట వ్యర్థంబాయెను । అకలంక
మగుమార్గమున్ । జూపవేసకలేశ నా । ౫॥ వేగిలే
చినది మొదలు । సంసారసాగరంబున నీదుచునీ
గుణము లోకవేళను । తలపగదె మేలనుచు నా॥౬
లోకవార్తలకుమరిగి । కరమొప్పమీకథలవిననేర
ను । ఏకరణిభవజలనిధి । తుదముట్టనీదుదును నా ।
౭॥ ఇలమనుజజన్మమెత్తి । సుజ్ఞానమించుకంతయు
లేకను । కలకజెందెడుచిత్తమున్ । స్వచ్ఛంబుగాజే
యు నా ॥౮॥ ఎంతపాపాత్ముడైన । మిముదలచికృ
తకృత్యుడౌనుపుడమి । నింతపరుసము సోకిన । లో
హంబుహేమమౌ నా ।౯॥ కామాంధకారమునను
పెక్కుదుష్కర్మముల జేసినేను ।నీమరుగుజొచ్చినా
ను । నామీదనెనరుంచు నా ।౧౦॥ సమయమయిన
పుడుమిమ్ము । దలచుటకు శక్తిగలుగునో కలుగదో ।
స్మరణతో దలతునిపుడె । నాహృదయకమలమున
నా ।౧౧॥ ఆటలన్నియురంకులు । నేనాడుమాట
లన్నియుబొంకులు । పాటింపనింతకైన । నున్నదే
పాపంబు నా । ౧౨॥ వావిదప్పినవాడను । దుష్క్రి

యావర్తనుడ నగుదునేను। పావనునిగా జేయ వేన ; నుపతితపావనుడ నా। ౧౩॥ ... మేదృఢమనుచు ను। తెలిసినే మోహబద్ధుడనగుచును। సాహసం బున జేసితి। నేగురుద్రోహంబు నారా॥ ౧౪॥ ఎన్ని జన్మములాయెనో। నేటికెందెందుజన్మించినానో। న న్నుదరి జేర్పగదవే। యిక నైననాతండ్రి నా। ౧౫ యమకింకరుల దలచిన। నాగుండెఝల్లుమనుచు నునున్నదియమునిబాధల మాన్పను। మాయప్ప వైద్యుడవు నారా। ౧౬॥ అరయకామక్రోధముల్। లోభంబు మోహమదమత్సరములు। తరగవెప్ప డుమనసున। నిన్నెపుడుతలచెదను నా। ౧౭॥ ఆ శాపిశాచిపట్టి। వైరాగ్యవాసనలజేరనియదు। గా సిపెట్టుచునున్నది। నేనేమిసేయుదును నారా। ౧౮॥ తాపత్రయంబుజెంది। చాలపరితాపమొం దెను చిత్తము। నీపాదములనమ్మిన। చల్లనైనిలువగ ల నా। ౧౯॥ చింతాపరంపరలచే। చిత్తంబుచీకా కుపడుచున్నది। సంతోషమున గూర్పవే। దివ్య ప్రసాదమును నా। ౨౦॥ ప్రియమెల్లను బోయె ను। ఆశలెడబాయజాలకనున్నవి।మాయాప్రసం

చమేల జేసెదవు మాయయ్యా నా। ౨౧॥ శరణు
జొచ్చినవాడను। నేజేయు దురితముల నపహరిం
చి। పరమపద మొసగగదవే। యికనైన పరమా
త్మనాథా॥ సంకల్పములుపుట్టిన। కర్మవాసనలదృ
ఢముగ జేయవు। సంకటమునొందించకే। సనుస
త్యసంకల్ప నారా। ౨౩॥ ఒకవేళ నున్నబుద్ధి।
యొకవేళ నుండదిక నేమిసేతు। విశదంబుగా జే
యవే। నీవునాచిత్తమున నారా॥ ౨౪॥ నెట్టుకొని
సకలజీవ। కోటులను కొట్టిభక్షించినాను। పొట్ట
కొఱకైనీచుల। సేవించిరట్టయితి నారా। ౨౫॥ నే
నుపుట్టినది మొదలు। ఆహారనిద్రలన్ జనెకాలము
పూనియెప్పుడు సేయుమునీపదధ్యానంబు నారా।
ప్రొద్దుబోవకయున్నను। వేసరక పొరుగిండ్లతిరు
గుగాని। బుద్ధిమాలినచిత్తము। నీయందు పొందదే
నారా। ౨౬॥ ఎన్నివిధములజూచిన। నిత్యమును
హృదయమునమిముమరువక। యున్నంతకన్న
సుఖము। వేరొకటున్నదే నా। ౨౭॥ లాభలో
భములవిడిచి। యిహపరంబులను ఫలమాసింపక
నీభక్తులైనవారు। ధన్యులైనెగడెదరు నా। ౨౮

ముందునీసృష్టిలేక । సచ్చిదానంద స్వరూపంబును ।
బొంది భేదమునొందక । బ్రహ్మమైయుందువట నా
౩౦ ॥ కాలత్రయాబాధ్యమై । మఱినిరాకారమై
యుండుకతన । జాలగాతత్త్వజ్ఞులు । తెలియుదు
రుసత్తనుచు నా ॥ ౩౧ ॥ జ్ఞానస్వరూపమునను । నా
జడమెజడపదార్థములనెల్ల । కానగాఁజేయు కతన
చిత్తండ్రుఘనులునిను నా । ౩౨ ॥ సుఖదుఃఖముల
రెంటికి । వేరగుచు సుఖరూపమైన కతన । అఖిల
వేదాంతవిదులు । ఆనందమండ్రునిను నా । ౩౩ ॥ గు
ణమొకటియైనలేని । నీయందు గుణమయంబైన
మాయ । గణుతింప గనుపట్టెడు । దర్పణముకైవ
డిని నా । ౩౪ ॥ అందుప్రతిబింబించిన । చిత్సదానం
దసముదాయమెల్ల । జెందునీశ్వరభావము । త్రిగు
ణసంశ్లిష్టమయి నా । ౩౫ ॥ సత్త్వంబురజముతమము
ననుమూడు సంజ్ఞలనుక్రమముతోడ । తత్త్వజ్ఞులేర్ప
రింప । తద్గుణ త్రయములను నా । ౩౬ ॥ ప్రకృతినీ
యందులీన । మయియుండివికృతిని జెందిన వేర్లను
సకల ప్రపంచ మిటుల । గనుపట్టెను కలంక నా ।
౩౭ ॥ మీరుసంకల్పించిన । యిష్టప్రకారమును జెం

దుమాయ । ఆరూఢీవివరించెద ।నవ్విధంబప్పయ్యో
నా । ౩౮ ॥ పంచభూతములుమనసు । బుద్ధియును
ప్రకటహంకారంబును । నెంచంగనాయెమాయ ।
యిదిగాప్రపంచంబు నా । ౩౯ ॥ భూతపంచకత
త్త్వసం । ఘాతమునంబుట్టెనంతఃకరణము । ఖ్యాతి
గానందుదోచె । చిత్తుజీవాత్మాయె నా । ౪౦ ॥ వెస
మనోబుద్ధిచిత్తహంకార వృత్తులంతఃకరణము । ప్రి
చురించు నవినాలుగు । తత్త్వరూపములాయె నా ।
౪౧ ॥ భౌతికరజోగుణమును నేకమై ప్రాణంబు బు
ట్టించెను । వానిభేదములచేత । పంచభావములా
యె నా । ॥ ౪౨ అరులప్రాణమపానము । వ్యానం
బుదానమానోదానముల్ । తలపనీసంజ్ఞలమరి । వా
యుతత్త్వములొప్ప నా । ౪౩ ॥ ప్రత్యేకభూతస
త్త్వ । గుణములను పరగబుద్ధీంద్రియములుసత్త్వ ।
మునజనియించెను । తత్త్వపంచక మగుచు నా ।
౪౪ ॥ చెవులు చర్మముకన్నులు । జిహ్వానాసికము పే
రులచేతను । తగిలిబుద్ధీంద్రియముల । విషయసంత
తి దెలియు నా । ౪౫ ॥ భౌతిక తమోగుణమున ।వి
షయములు తటుముగా జనియించెను । శబ్దస్పర్శ

రూప । రసగంధ నామములు నా । ౪౭ ॥ తొద్యశర
జోగుణమున । జనియించె నరోత్క శ్శ్రోంద్రియంబు
లు । ఐదుతత్త్వములగుచును । కర్మనిష్ఠాదులకు నా ।
౪౮ ॥ వాక్పాణిపాదపాయూ । పస్థలను వానివేళ్లమ
రుచుండు । పక్వహృదయులకు దెలియు । నీవిధ
ముపరమాత్మ నా । ౪౯ ॥ పలుకుపనులు నడుచును ।
మలమూత్రములవిడుచు నీయయిదును వెలయక
ర్మేంద్రియముల ।విషయములునలినాక్ష నా । ౪౯ ॥
పరగచంద్రుండు బ్రహ్మ క్షేత్రజ్ఞుడిరవొందురు
ద్రుండును । వరమానసాదులకును । అధిపతులువి
వరింప నా । ౫౦ ॥ అరయదిక్కులు వాయువు ।
సూర్యుడును వరుణుండు నశ్వినులును । పరగశ్రో
త్రాదులకును । అధిపతులు పరికింప నా । ౫౧ ॥ అ
నలుడింద్రుడువిష్ణువు । మృత్యువును అలప్రజాపతి
యుగూడి । యొనరరాగాదులకును । అధిపతులు
పరికింప నా । ౫౨ ॥ పంచీకృతంబాయెను । భూత
పంచకము ప్రబలించిసృష్టి । పంచీకృతముచేతను ।
స్థూలరూపములాయె నా । ౫౩ ॥ పదియింద్రియ
ములు మనసు । బుద్ధియుప్రాణంబులైదుగూడి ।

పదియేడుతత్త్వములును । సూక్ష్మరూపములాయె నారా । ౫౪ ॥ స్థూలసూక్ష్మములు రెండు । కలుగుటకు మూలమగునజ్ఞానము । లీలకారణమాయెను । జీవులకు నాలోన నా । ౫౫ ॥ ఈమూడుదేహముల కు । విశ్వంబునెల్ల ప్రకటంబాయెను । నామరూపముల చేత । లోకైకనాయకుడ నా । ౫౬ ॥ కొన్ని మావిని బుట్టును । గుడ్లలో గొన్ని తనువులు బుట్టును । గొన్ని ధరణిని బుట్టును । చెమటలనుగొన్ని హరి నా । ౫౭ ॥ ఈచతుర్విధభూతము । లందుకడు హెచ్చు మానవజన్మము । నీచముని చూడరాదు । తథ్యమే నిర్ణయము నా । ౫౮ ॥ ఈజన్మమందెకాని । ముక్తిమరియేజన్మమందులేదు । చేజేతదను దెలియక । మానవుడు చెడిపోవు నా । ౫౯ ॥ చేతనాచేతనములు । బుట్టుచును రోతలకు లోనగుచును । ఆటంకపడుచుండును । కర్మములచేతనుండు నా ౬౦॥ సకలయోనులబుట్టుచు । పలుమాఱుస్వర్గనరకము ల బడుచు । నొకటనూరటగానక । పరితాపమొందితిని నా । ౬౧ ॥ వెలయదియెనుబదినాలుగు । లక్షయోనులయందుబుట్టిగిట్టి । అలసిమూర్ఛలజెందుచు

బహుదుఃఖములచేత నా। ౬౨॥ క్రమముతోమ
నుజగర్భ। మునబడుచు కర్మవశగతుడగుచును। అ
మితముగనచ్చోటను। గర్భనరకమున బడు నా।
౬౩॥ ఈశ్వరాజ్ఞనుబుట్టిన। తెలివిచేహృదయము
న దలపోయుచు। విశ్వమున తనుబొందిన। పా
శెల్లవేర్వేరు నా। ౬౪॥ చాలు ఛీ యికజన్మము। ఇ
కపుట్టుచాలు శ్రీహరినిభజించి। మేలుజెందెదనను
చును। చింతించు నాలోన నా। ౬౫॥ ప్రసవకా
లమునతల్లి। గర్భమున పాదుకొని నిలువలేక। వసు
ధపయి నూడిపడిన। తెలివిచేవాపోవు నా। ౬౬॥
చనుబాలుగుడిచిప్రాణ। ధారణను నికమూత్రమ
లములోను। మునిగి తేలుచునుండును। దుర్గంధము
నదేలు నా। ౬౭॥ బాలత్వమునబిత్తరై। నలుగడల
పారాడుసిగ్గులేక। పాలుపడియౌవనమున। విష
యానుభవమొందు నా। ౬౮॥ ముదిమివచ్చిన వె
నుకను। సంసార మోహంబుమానకుండ। తుద
నేగుకర్మగతుల। పొందుటకు ముదమేమి నా। ౬౯
అజ్ఞాన లక్షణములు। ఇటువంటివని విచారించి న
రుడు। సుజ్ఞానమునకుదగిన। మార్గంబుచూడవలె

నా। ౨౦॥ వేదాంతవేదియైన సద్గురునిపాదపద్మము
లు జెంది। ఆదయానిధికరుణచే। సద్బోధమందవ
లె నారా। ౨౧॥ ఏవిద్యకైనగురువు। లేకున్న నావి
ద్యపట్టుపడదు। కావునను అభ్యాసము। గురుశిక్ష
కావలెను నా। ౨౨॥ గురుముఖంబున విద్యలు। ఎ
న్నిగైకొనిన భావజ్ఞానము। చిరతరాధ్యాత్మవిద్య।
నభ్యసింపగలేడు నా। ౨౩॥ అనపేక్షకుడు సద
యుడు। వేదాంతనిపుణుడయ్యాచార్యుడు। దొర
కుటపురూపమపుడు। గురుతైన గుఱియొప్ప నా।
౨౪॥ అట్టిసద్గురునివెదకి। దర్శించి యామహాత్ముని
పదములు। పట్టికృతకృత్యుడౌను। సాధకుడుగట్టి
గా నారా। మొగిసాధనములునాల్గు। కలనరుడు
ముఖ్యాధికారియగు। తగినయుప దేశమునకు।
యోగసాధకులకౌనునా। ౨౫॥ ఇదినిత్యమిదియని
త్యం। బనుచుతనమదివివేకించుటొకటి। అతడుని
హాపరసుఖములు। కోరనిది యిదియొకటి నా।
౨౭॥ ముదముతో శమదమాది। షట్క సంపద గ
లిగియుండుటొకటి। విదితముగముక్తిబొంద। గాం
క్షించుటదియొకటి నా। ౨౮॥ ఈనాల్గు సాధన

ముల। నధికారియై నిజాచార్యు జేరి। నానాప్రకా
రములను। శుశ్రూషనడుపవలె ను। ౭౯ ॥ ఉల్లము
న కాపట్యము। లవమైననుండనియక నిరతము।
తల్లిదండ్రియు దైవము। గురువనుచుతలపవలెనునా
రా౦ ॥ తనువుధనమును సంపద। గురునిస్వామ్మునిసమ
ర్పణము చేసి। యెనసితత్పరతంత్రుడై। నిత్యము
నుమెలగవలెనునా।రా౧ ॥ ఏనిష్ఠగురునిష్ఠకు। దీటు
గాదీప్రపంచంబునందు। మానసముదృఢము చేసి।
యలరవలెమౌనియై నా। రా౨ ॥ ఇట్టిశిష్యునిపాత్రి
త। వీక్షించి హృదయమున కారుణ్యము। నెట్టు
కొనిబ్రహ్మవిద్య గురుడొసగు నెయ్యమున నా।
రా౩ ॥ బ్రహ్మంబుగలుగగానే। ఏతత్ప్రపంచంబుగ
లిగియుండు। బ్రహ్మంబులేకున్నను। లేదీప్రపం
చంబు నా। రా౪ ॥ ఈవిధంబున సూక్తుల। బ్రహ్మస
ద్భావంబు గలుగ జేసి। భావగోచరముచేయు। చి
త్స్వరూపముల్లెనునా।రా౫ ॥ ఆబ్రహ్మమందెబుట్టు
విశ్వంబునాబ్రహ్మమందెయుండు। ఆబ్రహ్మమందె
యణగు। అదెచూడుమని చూపు నా। రా౬ ॥ అది
సచ్చిదానందము। అదిశుద్ధమదిబుద్ధమదియుక్త

ము । అదిసత్యమదిసత్యము । అదివిమలమనితెలు
పు నా । ౭౭॥ అదెబ్రహ్మమదివిష్ణువు । అదెరుద్రుడ
నియెసర్వేశ్వరుండు । అదిపరంజ్యోతి యనుచు ।
బోధించు విదితముగ నా । ౭౮ ॥ భావింపవశము
గాదు । నిట్టిదని పలుకశక్యంబుగాదు । భావంబు ని
లుపుచోట । అదితానుపరమౌను నా । ౭౯॥ అది
మాయతోఁగూడగ । శివుడాయెనదియె విద్యనుగూ
డగ । విదితముగ జీవుడాయె । ననితెలుపు వేశ్వర
నా । ౮౦॥ శివుడుకారణశరీర । కార్యంబు జీవుడా
లక్షణము । ద్వివిధముగ తెలియుమనుచు । బోధిం
చు వివరముగ నా । ౮౧॥ అరయ నిరువదినాలుగు
తత్త్వంబులైయుండు నందమగుచు । కరతలామల
కముగను బోధించు క్రమమునను నా । ౮౨॥ కా
రణము కార్యమగుచు । వ్యవహార కారణాఖ్యత
నుండును । ఆరూఢిబ్రహ్మాండము । పిండాండ మని
తెలుపు నా । ౮౩ అయిదుభూతములు నింది్రి । య
ములుపది । యంతరంగములు నాల్గు । ఐదువిషయ
ములుతత్త్వ । సంఘాతమని తెలుపు నా । ౮౪ ॥ స్థూ
లసూక్ష్మాకృతులును । కారణముతో మూడుతెజ

గులగును । నీలమగునందునమరు । అనితెలుపులా
రించి నా । ౯౫ ॥ వెలసిపంచీకృతములు । అగుభూ
తములకు బుట్టినదితనువు । స్థూలంబునదియనుచు
ను । బోధించుదయతోడ నారా । ౯౬ ॥ ఐదునయి
దింద్రియములు । ప్రాణంబులయిదు మనసునుబు
ద్ధియు । పాదుకొనిసూక్ష్మమందు । బోధించుపరిక
టముగ నా । ౯౭ ॥ గాఢమగు నజ్ఞానము । ఈరీతి
కారణ శరీరమగును । మూఢులకు వశముగాదు ।
తెలియనిను మోదమున నా । ౯౮ ॥ ఈమూడుత
నువులందు । తానుండియాతనువు తామనుచును ।
వ్యామోహపడుచుండును । జీవుండువరుసతో నా
౯౯ ॥ కలలేక నిద్రించును । కలగాంచికడుమేలు
కొనుచుండును । కలకాల మీజీవుడు । త్రివిధముల
గలిసియును నా । ౧౦౦ ॥ ప్రాజ్ఞతైజసవిశ్వులు । తా
నెయీపర్యాయముగ జీవుడు । ప్రజ్ఞగోల్పడిపొం
దును । సంసారబంధంబు నా । ౧౦౧ ॥ మూడవ
స్థలకుసాక్షి । నైనట్టిమూలంబుతానెలిసిన । జూడు
మనిసన్మార్గము । తేటగాజూపుచును నా । ౧౦౨ ॥ నీ
వుదేహంబుగావు । ప్రాణంబునీవు గావెంద్రియము

లు। నీవుగాదనితెలుపును। వేదాంత నియమమున
నా। ౧౦౩॥ అనలతప్తంబుగాదు। జలమునను ము
నిగితడిజెందబోదు। అనిలశుష్కంబుగాదు। నిరు
పమంబని తెలుపు నా। ౧౦౪॥ కావునహంకారమి
ప్పుడు చిత్తంబుగావీవె బుద్ధినీవు। కావు మనసునుస
త్యము। సాక్షివగుగట్టిగా నా। ౧౦౫॥ దేహధర్మ
ములునీకు। తోచుటంతేగానిత్యముగను మోహం
బుమానుమనుచు। బోధించుముఖ్యముగ నా।౧౦౬
ఎన్ని దేహములుచెడిన। నీవుచెడని యేకస్వరూపు
డగుచు। చెన్నలరియుందువిలను। తత్వప్రసిద్ధ
ముగ నా। ౧౦౭॥ అన్ని వేదాంతవాక్య। ములలో
మహావాక్యములునాలుగు। నిన్నునీశ్వరుని గాను
వర్ణించునికముగ నా। ౧౦౮॥ ఉభయదృశ్యోపా
ధులు। కడదోసి పోకయయ్యాత్మమిగులు। అభ
యముగ నిటులెప్పుడు। చింతింపు మనితెలుపు నా
౧౦౯॥ జీవశివతారతమ్య। మునసైక్యసిద్ధికానేరద
నుచు। భావసంశయముతీర్పు। కార్యార్థ పటిమ
చే నా। ౧౧౦॥ నిర్వికారుడవునీవు। నీయందెనిజమై
నచందమునను। దోచుప్రకృతివికారము। లనితె

బుపప్రౌఢిఁజేచే నా। ౧౧౧॥ సద్గురుండీరీతిగా। బో
ధించుసరళితో వాక్యార్థము। హృద్గతము జేసియుం
డి। జగతి జీవింపుదును నా। ౧౧౨॥ అనిచింతనము
చేయుచు। చిత్తమున। తనివిజెందుచునెప్పుడు। క
నుదమ్ములనుముడుచుచు । ధ్యానంబు జేయు నా।
౧౧౩॥ అపగతాఘకృత్యుఁడై। యీరీతి యభ్యాస
మొనరింపుచు। అపరోక్షసిద్ధినొందు। బ్రహ్మంబు
తానగుచు నా। ౧౧౪॥ కందళిత హృదయుఁడగు
చు। సచ్చిదానంద స్వరూపుఁడగుచు। సందర్శితా
త్ముఁడగుచు। నుండునవికారతను నా। ౧౧౫॥ అవ్య
యానంద పూజ్య। ఘనరాజ్య సింహాసనాసీనుఁడ
గుచు। భవ్యాత్ముఁడై వెలసెను। పూజ్య సంభావ్యుఁడై
నా। ౧౧౬॥ నీవుసకలంబుగాని। యున్న దేనికన్న
వేరొకటి।జీవుఁడనివర్ణించుట। వ్యవహార సిద్ధికిని నా
౧౧౭॥ చిలుకపలుకులుపలికితి। నాకేమితెలియుత
త్త్వరహస్యము। వలదుననునేరమెంచ । సాధుల
కు నలినాక్ష నా। ౧౧౮॥ శరణుభక్తార్తిహారి। గు
రురూపశరణుసజ్జన రక్షక । శరణుదురితౌఘనా
శ। శరణిపుడు కరుణించు నారాయణా। ౧౧౯॥

శ్లో॥ కాయేనవాచామన సేంద్రియైర్వా
బుద్ధ్యాత్మభావాప్రకృతేస్స్వభావాత్
కరోమియద్యత్సకలంపరస్మై
న్నారాయణాయేతిసమర్పయామి.

నారాయణశతకము.

సంపూర్ణము.

ప్రకటన పత్రిక.

గోదావరిజిల్లా కాకినాడనగరం మసీదువీధి నెం 1862 గలయింటియందుండు వం. వేంకటేశ్వర విద్యాసాగర ప్రెస్సునందు 100రకముల హిందూస్త్రీల పాటలు కథలు దండకములు భామావేషకలాపము పెద్దబ్బశతకములు వగైరా అనేకరకములు తెలుగుగ్రంథములు సరసమైనధరలకు విక్రయించబడును. ప్రొప్రయిటరు - వంగ వేంకటరంగనాథరావు.